ప్రజాశక్తి
మంగళవారం 13 డిసెంబర్ 2022 5
శ్రీ సత్యసాయి



ప్రశాంతంగా డీఎడ్ 4వ సెమిస్టర్ పరీక్షలు

అనంతపురం సిటీ : ఉమ్మడి అనంతపురం జిల్లాలో సోమవారం జరిగిన డీఎడ్ నాల్గవ సెమిస్టర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. అనంతపురం పట్టణంలో కస్తూరిబా నగరపాలిక బాలికోన్నత పాఠశాలలో జరుగుతున్న పరీక్షలను జిల్లా విద్యాశాఖ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ గోవిందు నాయక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సెంటర్‌లో 66 మందికి గాను 62 మంది హాజరయ్యారని చెప్పారు. సత్యసాయి జిల్లా బుక్కపట్నం డీఈడీ కళాశాలలో ఏర్పాటు చేసిన సెంటర్లో 160 మంది విద్యార్థులకు గాను 154 మంది హాజరు అయినట్లు తెలిపారు. రెండు జిల్లాల్లో కలిపి 10 మంది గైర్హాజరు అయ్యారన్నారు.



పరీక్షలను పరిశీలిస్తున్న గోవిందునాయక్



పది నమూనా పరీక్షా పత్రాలను విడుదల చేస్తున్న యుటిఎఫ్ నాయకులు, కలెక్టర్

యుటిఎఫ్ 'పది' నమూనా

పరీక్షా పత్రాల పుస్తకాలు విడుదల

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

యుటిఎఫ్ ఆధ్వర్యంలో ముద్రించిన పదవ తరగతి నమూనా పరీక్షా పత్రాల పుస్తకాలను కలెక్టర్ పి.బసంత్ కుమార్ జిల్లా విద్యాశాఖ అధికారి యు.మీనాక్షితో కలిసి సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ముద్రించిన పది పరీక్ష నమూనా పుస్తకాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉంటాయన్నారు. వీటిని పదో తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు జీవితంలో మంచి లక్ష్యాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. డిఇఒ మాట్లాడుతూ జిల్లాలో ఈ ఏడాది పదవ తరగతిలో ఉత్తీర్ణత శాతం పెరిగి రాష్ట్రంలోనే మంచి స్థానాన్ని పొందాలన్నారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నాగేంద్ర మాట్లాడుతూ యుటిఎఫ్ ఉపాధ్యాయుల సంక్షేమమే కాకుండా విద్యారంగం, విద్యార్థుల విద్యాభివద్ధికి నిరంతరం పని చేస్తోందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే బడుగు బలహీన వర్గాల పిల్లలను దష్టిలో ఉంచుకుని తెలుగు, ఇంగ్లీషు మీడియంలలో మోడల్ పుస్తకాలు ముద్రించినట్లు చెప్పారు. గత 30 సంవత్సరాల నుంచి ఉపాధ్యాయ రంగంలో నిష్ణాతులైన నిపుణులతో అన్ని సబ్జెక్టుల్లో నాలుగు మోడల్ పేపర్స్‌ను సమాధానాలతో కలిపి తయారు చేయించామన్నారు. 10వ తరగతి విద్యార్థులు అందరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు కె.భూతన్న, సహాధ్యక్షులు జిహెచ్.బాబు, రాష్ట్ర కౌన్సిలర్ ఎంవి.మారుతి, శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు డి.శ్రీనివాసులు, సి.హరికష్ణ, కె.చంద్రశేఖర్ నాయుడు, చెన్నకేశవులు, ఎం.ఆంజనేయులు, శివ, మహలింగప్ప, గోపాల్, రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం

♦ నిరుద్యోగ యువతకు రుణాలు మంజూరు చేయండి ♦ కలెక్టర్ బసంత్ కుమార్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

వైఎస్ఆర్ జగనన్న బడుగు వికాసం, పిఎంఈజిపి తదితర పథకాల ద్వారా పారిశ్రామిక రంగాన్ని అభివద్ధి చేసి నూతన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందించాలని కలెక్టర్ బసంత్ కుమార్ జిల్లా పరిశ్రమల మేనేజర్‌ను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ లో మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి) సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ ఎంఎస్ఎంఇల ఏర్పాటుకు మండల స్థాయిలో జరిగే సమావేశాలలో పరిశ్రమల ప్రాధాన్యతలపై అవగాహన కల్పించాలని పరిశ్రమల శాఖ ఎపిఐఐసి, బ్యాంకర్లు తదితర సంబందిత అధికారులకు తెలియజేశారు. నూతన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడంతో పాటు వైఎస్ఆర్ జగనన్న బడుగు వికాసం, ప్రధానమంత్రి ఉపాధి కల్పన తదితర పథకాల ద్వారా పారిశ్రామిక రంగాన్ని అభివద్ధి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పారిశ్రామిక అభివద్ధికి సంబంధించి స్టాండప్ ఇండియా, పిఎంఈజిపి తదితర పథకాల ద్వారా యువ పారిశ్రామిక వేత్తలను గుర్తించాలన్నారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయాలని లీడ్ బ్యాంకు మేనేజర్‌ను ఆదేశించారు. సమావేశంలో ఇన్పుట్ సబ్సిడీ కింద 11 పరిశ్రమలకు రూ4.50 కోట్లు, వడ్డీ రాయితీ కింద 47 పరిశ్రమలకు 0.30 కోట్లను రుణాల మంజూరుకు సమావేశంలో ఆమెదం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ జిఎం చాంద్‌బాషా, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మురళీమోహన్, డిక్కీ ప్రతినిధి కె.వెంకటరమణ, రాజశేఖర్, శంకర్‌ప్రసాద్, నాగరాజు పాల్గొన్నారు.

త్వరితగతిని 'స్పందన'కు పరిష్కారం : కలెక్టర్

వివిధ సమస్యలపై స్పందన కార్యక్రమంలో ప్రజలు ఇచ్చే అర్జీలకు త్వరితగతిని పరిష్కారం చూపాలని ఆయా శాఖల అధికారులకు కలెక్టర్ బసంత్‌కుమార్ సూచించారు. సోమవారం నాడు పుట్టపర్తి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జాయింట్ కలెక్టర్ టిఎస్.చేతన్, పుట్టపర్తి ఆర్డీవో భాగ్యరేఖతో కలిసి స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వివిధ ప్రాంతాల ప్రజలు 127 అర్జీలను అందించారు. అనంతరం కలెక్టర్ జిల్లాలోని అన్ని మండలాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. స్పందన గ్రీవెన్స్‌లో వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలన్నారు. రీ ఓపెన్ క్యాటగిరీలో మళ్లీ అర్జీలు పదేపదే రాకుండా నాణ్యమైన పరిష్కారం చూపించాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణా పనులను అనుకున్న సమయంలోపు పూర్తి చేయాలన్నారు. నిర్మాణ పనుల్లో మడకశిర నియోజకవర్గం అగలి, అమరాపురం మండలాలలో పనులు ఆలస్యంగా జరుగుతున్నాయని సంబంధిత అధికారులు వీటిపై స్పందించి వేగం పెంచాలన్నారు. గోరంట్ల, హిందూపురం, నల్లమాడ, సోమందేపల్లి, తనకల్లు మండలాల్లోనూ పనులను వేగవంతం చేయాలన్నారు. జగన్న కాలనీల్లో గృహ నిర్మాణ పనులపై సంబంధిత అధికారులు దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పందన తహశీల్దార్ గోపాలకష్ణుడు, డిఆర్‌డిఎ పీడీ నరసయ్య, డీఈవో మీనాక్షి, సిపిఒ విజయ్ కుమార్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



డిఐఈపిసి సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బసంత్‌కుమార్

'గడపగడప'లో ఎమ్మెల్యేకు చుక్కెదురు

ప్రజాశక్తి కదిరి టౌన్

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేకు ప్రజల నుంచి వ్యతిరేకత ఎదురైంది. సోమవారం కదిరి రూరల్ మండలం, పట్నం గ్రామ పంచాయతీలోని రాచువారిపల్లి తండా, వీరేపల్లిపేట, ఏటిగడ్డ తండా గ్రామాలలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే సిద్ధారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పలువురి నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. 'గతంలో మీ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలు పరిష్కారం కానప్పుడు ఏ మొహం పెట్టుకొని మా గ్రామానికి వచ్చార'ంటూ ఎమ్మెల్యేను నిలదీశారు. పట్నం చెరువులో పుష్కలంగా నీరు ఉన్నప్పటికీ చెరువు కింద సాగు చేసుకుంటున్నా రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చెరువు సొసైటీ పరిధిలోకి వెళ్ళినందున మూడు సంవత్సరాల కాలంగా చెరువులో నీరున్నా పంటలు పెట్టుకోలేని దుస్థితి ఏర్పడిందని అన్నారు. చెరువు సమస్యను రోడ్ల సమస్యపై పలుమార్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినా ఇంతవరకు పరిష్కారం కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే పంచాయతీలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని ఇంతవరకు గ్రామానికి సరైన రోడ్డు మార్గం లేదని వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యేను నిలదీశారు. దీంతో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యలను తెలుసుకునేందుకే గడపగడప మన ప్రభుత్వం నిర్వహిస్తున్నామని. మూడున్నర సంవత్సరాలుగా నియోజకవర్గంలో రోడ్లన్నీ తామే వేస్తున్నామని చెప్పారు. పూర్తిగా ప్రజల వద్దకు పాలనను తీసుకువచ్చి, నిజమైన లబ్ధిదారులకు లబ్ధి చేకూరే విధంగా చర్యలు చేపట్టారన్నారు. అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థల ద్వారా లబ్ధిదారుల ఇంటి వద్దకే చేరవేస్తున్నామన్నారు. నిరంతరం ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అమర్నాథ్ రెడ్డి, జెడ్పీటీసీ రాధాబాయి, మండల కన్వీనర్ ప్రకాష్, వైస్ ఎంపీపీ ఆనంద్‌నాయక్, సర్పంచి చలపతి నాయక్, జిల్లా అగ్రి బోర్డ్ మెంబర్ సుధీర్ రెడ్డి, టిఎం. మైనుద్దీన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఇంద్రారెడ్డి, సర్పంచులు భాస్కర్, నారాయణ నాయక్, శ్రీనివాసులు నాయక్, రాంప్రసాద్ రెడ్డి, ఎంపిటిసి కుమార్ రెడ్డి, శివకుమార్, నరసింహులు నాయక్, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, ఎస్టీసెల్ కృష్ణ నాయక్, గంగిరెడ్డి, జైనుల్లా, ప్రభాకర్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



స్థానికుడితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి



వినతిపత్రం అందజేస్తున్న తెలుగుయువత నాయకులు

గంజాయి, డ్రగ్స్‌ను అరికట్టాలని వినతి

పుట్టపర్తి రూరల్ : మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలను అరికట్టాలని తెలుగుయువత నాయకులు కోరారు. ఈ మేరకు వారు శ్రీ సత్య సాయి జిల్లా అడిషనల్ ఎస్పీ రామకృష్ణ ప్రసాద్‌కు సోమవారం ఎస్పీ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఉద్యోగ కల్పనలో యువతను ముఖ్యమంత్రి మోసం చేస్తున్నారని హామీ ఇచ్చిన మాటను ఆయన నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి అసాంఘిక కార్యకలాపాలు పెరిగిపోయాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి అంబులెన్స్ రమేష్, పుట్టపర్తి నియోజకవర్గ అధ్యక్షులు ఓబుల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మనోహర్ మాల, జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, అసెంబ్లీ కమిటీ సభ్యులు సుధీర్, మధుసూదన్ రెడ్డి ,మహేష్ రెడ్డి, రాజేష్, శివప్రసాద్ రెడ్డి, మల్లికార్జున, నారేపల్లి రామచంద్ర, బీడుపల్లి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : పట్టణంలో నిషేదిత గంజాయిని ఆక్రమంగా రవాణా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని తెలుగుయువత రాష్ట్ర అధికారప్రతినిధి చిన్నూరు విజయ్ చౌదరి కోరారు. ఈ మేరకు సోమవారం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ నియోజకవర్గం అధికార ప్రతినిది తొగట అనిల్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు సంగాలబాలు, నాయకులు అమరా, సుధాకర్‌నాయుడు, మిడతల యుగంధర్, పవన్‌రెడ్డి, బొంత చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా విద్యార్థులకు అభినందనలు

కొత్తచెరువు : వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచి గెలుపొందిన విద్యార్థులను నారాయణ ఎజిఎం రమేష్‌బాబు, రీజనల్ ఇన్‌ఛార్జి గురుప్రసాద్ అభినందించారు. 2022 నాసా కాంటెస్ట్ అర్హత పోటీలకు కొత్తచెరువులోని నారాయణ పాఠశాల నుండి 14 మంది విద్యార్థులు అర్హత సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



చదరంగం పోటీలను ప్రారంభిస్తున్న ముఖ్య అతిథులు

తెలివిని పెంచే ఆట చదరంగం

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

చదరంగం ఆటతో మేధాశక్తి మెరుగుపడుతుందని రూరల్ సిఐ మన్సూరుద్దీన్ అన్నారు. స్థానిక కళాజ్యోతిలో సోమవారం నిర్వహించిన అండర్-14, అండర్-17 చెస్ క్రీడాకారుల ఎంపికను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రూరల్ సిఐ మన్సూరుద్దీన్, కళాజ్యోతి ప్రెసిడెంట్ నారాయణప్ప, కార్యదర్శి శింగనమల రామకృష్ణ, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి అంజన్న, పట్టణ ప్రముఖులు శిరీష, పీఈటీ శివకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ క్రీడాకారులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. చెస్ మేథాశక్తికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. చదరంగంలో మంచి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులు చెస్ ఆడి క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చెస్ క్రీడాకారులు పాల్గొన్నారు.

బడి బస్సులపై తనిఖీలు ముమ్మరం చేయండి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలోని ప్రవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల నిర్వహకులు అద్దె బస్సులతో పాటు బస్సు స్థాయికి మించి విద్యార్థులను తరలిస్తున్నారని వీటిపై తనఖీలు నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాబావలి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం స్థానిక రవాణశాఖ ప్రాంతీయ కార్యాలయంలో రవాణ శాఖ అధికారి కరణ సాగర్ రెడ్డికి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్బంగా బాబావలి మాట్లాడుతు హిందూపురం డివిజన్ వ్యాప్తంగా ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో నడుపుతున్న బడి బస్సులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హిందూపురం పట్టణంలో నారాయణ విద్యాసంస్థలు ఎలాంటి అనుమతులు లేకుండా అద్దె బస్సులో విద్యార్థులను తరలిస్తున్నాయన్నారు. అదే విధంగా కార్పొరేట్ విద్యాసంస్థల బడి బస్సులలో సామర్థ్యం కన్నా ఎక్కువ మంది విద్యార్థులను తరలిస్తున్నారని కనీస సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయలేదని అన్నారు. ఇలాంటి విద్యాసంస్థలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన ఆర్‌టిఓ మాట్లాడుతూ ఇప్పటికే నారాయణ పాఠశాల బస్సును సీజ్ చేశామని, మిగిలిన పాఠశాల బస్సులను తనఖీ చేసి, నిబందనలు పాటించకుంటే తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు భగత్, అభి, మహేష్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీవోకు వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

వైసిపి ప్రజావ్యతిరేక ప్రభుత్వం:టిడిపి

పుట్టపర్తి రూరల్: వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండ కట్టడానికి తెలుగుదేశం పార్టీ చేపట్టిన ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని సోమవారం మండల పరిధిలోని వెంకటగారిపల్లిలో సోమవారం ప్రారంభించారు. అందులో భాగంగా తెలుగుదేశం నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక కార్యక్రమాకలు సంబందించిన బ్రోచర్లను పంపిణీ చేశారు. అంతకుమునుపు తెలుగుదేశం పార్టీ నాయకులు ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి సంబందించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం మూడున్నర సంవత్సరాల కాలంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. ఇదేవిధంగా రాష్ట్రం ముందుకు వెళితే ఆంధ్రప్రదేశ్ అధోగతి పాలవుతుందని అన్నారు. ఒక చేత్తో బటన్ నొక్కి మరో చేత్తో వాటిని లాక్కుంటున్నారని విమర్శించారు. ధరల పెరుగుదలతో ప్రజలు అల్లాడిపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల కన్వీనర్ విజయ్ కుమార్, శ్రీరామిరెడ్డి, పుల్లప్ప, ఉపేంద్ర, ఓబులేసు, సర్పంచులు వెంకట గారి పల్లి లక్ష్మీదేవి ,కప్పలబండ చిన్న పెద్దన్న ,పైపల్లి ప్రవీణ్ కుమార్, అంబులెన్స్ రమేష్ , మాజీ సర్పంచి మురారి, మురళి, వీరభద్ర, బొమ్మయ్య, లెక్కల గోపాల్, లోకేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

తనకల్లు : మండలం దిగువ తొట్లి పల్లి పంచాయతీపరిధిలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ తొట్లి రెడ్డి శేఖర్ రెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు కావడి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ బ్రహ్మానందరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు సొంపాళ్యం నాగభూషణ, రాష్ట్ర ఎస్టీ సెల్ నాయకులు భూక్య హరి నాయక్, మధుకర్ నాయుడు, చిన్నప్ప, మహేష్, మైనార్టీ నాయకులు జియావుల్లా,ఉత్తన్న నాయక్, మండల ఉపాధ్యక్షులు కుల్లాయప్ప, వార్డ్ మెంబర్ దామోదర, జయరాజు, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.



పుట్టపర్తి మండలంలో పాల్గొన్న మాజీమంత్రి, తదితరులు



తనకల్లు మండలంలో పాల్గొన్న నాయకులు

నకిలీ ఓట్లను తొలగించండి

పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు

అనంతపురం కలెక్టరేట్ : 2023లో జరుగు ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నకిలీ ఓట్లు నమోదు చేసుకున్న వారిని తొలగించాలని పశ్చిమ రాయలసీమ పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు కోరారు. ఈ మేరకు సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో నిర్వహించిన స్పందన గ్రీవెన్స్‌లో కలెక్టర్ నాగలక్ష్మిని కలిసి అర్జీని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప, అనంతపురం, కర్నూలు నియోజకవర్గాల పరిధిలోని పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఓట్ల నమోదులో నకిలీలను చేర్పినట్లు తెలుస్తోందన్నారు. అధికార పార్టీ నాయకులు వాలంటీర్లను ఓటు నమోదు కార్యక్రమంలో భాగస్వామ్యం చేసి అక్రమాలకు పాల్పడ్డారన్నారు. డిగ్రీ పూర్తి చేయని వారిని నకిలీ సర్టిఫికెట్లతో ఓటర్లుగా నమోదు చేశారన్నారు. ఇలాంటి వాటిని తాము కొన్నింటిని గుర్తించామన్నారు. జిల్లా అధికారులు నకిలీ ఓట్లను గుర్తించి వాటికి కారణం అయిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ నకిలీ ఓట్లను తొలగిస్తామని, ఇందుకు వాలంటీర్లు సహకరించి ఉంటే వారిని తొలగిస్తామని తెలియజేశారు.

బాధితురాలికి ఆత్మీయట్రస్టు చేయూత

ధర్మవరం టౌన్ : భర్తను కోల్పోయిన సీఆర్‌పి గాయిత్రికి ధర్మవరం పట్టణానికి చెందిన ఆత్మీయట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం ఆర్థిక సాయం అందజేసింది. రామగిరి మండలం పేరూరు క్లస్టర్ రీసోర్స్ పర్సన్(సిఆర్‌పి)గా పనిచేస్తున్న గాయిత్రి భర్త జీవిఒక అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో ధర్మవరం ఆత్మీయ ట్రస్ట్ కార్యాలయంలో ట్రస్ట్ చైర్మన్, యుటిఎఫ్ జిల్లాఅధ్యక్షులు శెట్టిపి జయచంద్రారెడ్డి, వైస్ చైర్మన్ శెట్టిపి సూర్యప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో బాధితురాలికి రూ.10వేలు అందజేశారు. ఈ సందర్భంగా శెట్టిపి జయచంద్రారెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న సిఆర్‌పిలు,ఉపాధ్యాయులు తమవంతుగా బాధితురాలికి ఆర్థికసాయం చేయాలని కోరారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

అమరాపురం : ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టిందని స్థానిక ఎమ్మెల్యే తిప్పేస్వామి తెలిపారు. మండల పరిధిలోని హేమావతి సచివాలయం 2లో గల గుణిహళ్లి, తంబాలపల్లి తదితర గ్రామాల్లో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈసందర్భంగా నాయకులు ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల అమలు తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. సర్పంచి తిప్పేస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ నళిని, డైరెక్టర్ చిక్కన్న, సింగల్ విండో అధ్యక్షులు బాగాల చిక్కన్న, ఎంపిపి ఈరన్న, జెడ్పీటీసీ స్వర్ణ నరసింహమూర్తి, వైస్ ఎంపిపి కృష్ణమూర్తి తదితరులతో పాటు ఆయా శాఖల అధికారులు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కరపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే

రాష్ట్ర స్థాయి పోటీలకు జైన్ స్కూల్ విద్యార్థులు


కదిరి టౌన్ : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మార్షల్ ఆర్ట్స్ జిల్లా సెలక్షన్స్ నిర్వహించారు. అందులో కదిరి పట్టణంలోని జైన్ స్కూల్ కి చెందిన ఐదుగురు విద్యార్థులు ఉత్తమమైన ప్రతిభ కనబరిచినట్లు మాస్టర్ తెలిపారు. అత్యుత్తమ ప్రతిభను కనపరచి అండర్ 14 క్యాటగిరిలో రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారన్నారు. వీరిని స్కూల్ ప్రిన్సిపల్ జయగుప్త, మాస్టర్ షాకీర్, ఉపాధ్యాయులు అభినందించారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం : పల్లె

ఓబుల దేవర చెరువు : టిడిపి కార్యకర్తలకు అండగా ఉంటామని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి తెలిపారు. మండలంలోని కొండకమర్ల, శేషయ్య గారి పల్లి తండా, ఎస్ కొత్తపల్లి తదితర గ్రామాల్లో ఆయన సోమవారం పర్యటించారు. శేషయ్య గారి పల్లి తండాలో మృతిచెందిన ఓబులమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ జాకీర్ అహ్మద్, జయ చంద్రారెడ్డి, కొండ ఈశ్వరయ్య, బడిసం రామాంజనేయులు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎస్ గంగాద్రి, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

వివాహానికి ఆర్థికసాయం

కదిరి టౌన్ : కదిరి రూరల్ మండలం కుమ్మరవాండ్ల పల్లికి నిరుపేద కుటుంబానికి చెందిన వడ్డే గంగరాజు కుమార్తె వివాహానికి వైసిపి రాష్ట్ర సహాయకార్యదర్శి డాక్టర్ బత్తల హరిప్రసాద్ తన వంతుగా ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బత్తల వెంకటరమణ, వైస్ ఎంపిపి బత్తల ఆదినారాయణ, పట్నం షామీర్, ముబారక్, బలపాల చంద్ర తదితరులు పాల్గొన్నారు .



సాయం అందజేస్తున్న బత్తల కుటుంబసభ్యులు

ప్రతిభా విద్యార్థికి అభినందనలు

ధర్మవరం టౌన్ : స్థానిక కెవిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఎ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఎం.ఎస్ చరణ్‌కు అమెరికాలో ఒక సెమిస్టర్ లో చదివేందుకు అవకాశం రావడం పట్ల ప్రిన్సిపల్ ప్రభాకర్ రెడ్డి, అధ్యాపకులు అభినందించారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ చరణ్ సాయి ఇంగ్లీష్ ,హిందీ భాషల్లో అనర్గళంగా ఉపన్యసించినందుకు రెడ్ రోప్ ఉద్యమ సంస్థ ఎంపిక చేసినట్లు చెప్పారు. మన రాష్ట్రం నుండి ఇద్దరు విద్యార్థులు అమెరికాకు ఎంపిక కావడం, అందులో శ్రీ సత్యసాయి జిల్లా నుండి తమ కళాశాల విద్యార్థి చరణ్ సాయి ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జీవన్ కుమార్, అధ్యాపకులు చిట్టెమ్మ, షమీవుల్లా, పుష్పావతి, గౌతమి, భువనేశ్వరి, ఆనంద్, రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

ఓబుల దేవర చెరువు : మండలం పరిధిలో ఉన్న దాదిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో ఉన్న అక్కదేవతల ఆలయ ప్రాంగణంలో నూతన సోమలింగేశ్వర ఆలయ అభివృద్ధికి గోరంట్ల మండలం శెట్టి చిన్నపల్లి గ్రామానికి చెందిన ఆలయ కమిటీ మెంబరు నంజిరెడ్డి విరాళం అందజేశారు. ఈమేరకు ఆలయ పూజారిపెంటకేష్‌కు రూ.10,116లు అందజేశారు. అనంతరం భక్తులకు అడ్వకేట్ ఎస్ఆర్ ఆంజనేయులు, అశ్విని దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

హిందూపురం : ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం తన కార్యాలయంలో ప్రజా సమస్యల-పరిష్కార వేదికను నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు తమ ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్సీకి వివరించారు. ఆ సమస్యలపై స్పందించిన ఎమ్మెల్సీ సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేశారు.

విద్యార్థులకు దుస్తులు పంపిణీ

హిందూపురం : ఏపి ఆగ్రోస్ చైర్మన్ నవీన్‌నిశ్చల్ పట్టణంలోని బాలాజీ కళాశాలలో 800 మంది విద్యార్థులకు దుస్తులను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నవీన్ నిశ్చల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను పునస్కరించుకుని జిల్లాలో జరుపాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగానే ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



దుస్తులు పంపిణీ చేస్తున్న నవీన్‌నిశ్చల్

ఫ్యామిలీ కేర్ ఆస్పత్రి ప్రారంభం

ప్రజాశక్తి - కదిరి టౌన్

కదిరిలోని వెటర్నరీ హాస్పిటల్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్యామిలీ కేర్ హాస్పిటల్‌ను ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కదిరి పట్టణవాసి డాక్టర్ టీఎస్ మహమ్మద్ ముస్తఫా స్థానిక ప్రజలకు సేవలందించాలన్న సదుద్దేశంతో ఆసుపత్రిని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వైద్య సేవలలో మంచి అనుభవం కలిగిన వ్యక్తి వైద్యసేవలను కదిరి ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సాదిక్, టిఎం మైనుద్దీన్, కౌన్సిలర్ జిలాన్, ఎంపీపీ అమర్నాథ్ రెడ్డి, జెడ్పీటీసీ రాధాబాయి, మండల కన్వీనర్ ప్రకాష్, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, సర్పంచి నారాయణ నాయక్, ఎంపీటీసీ నరసింహులు నాయక్, ఎస్టీసెల్ కృష్ణ నాయక్, బాబ్జాన్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.



ఆసుపత్రిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సిద్ధారెడ్డి



ప్రతిభా క్రీడాకారులతో పాఠశాల ప్రతినిధులు

సౌత్ జోన్ వాలీబాల్ టోర్నమెంట్‌కు 'మంగళకర' విద్యార్థులు

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

చెన్నైలో ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించే సౌత్ జోన్ వాలీబాల్ టోర్నమెంట్‌కు మంగళకర విద్యార్థులు ఎంపికైనట్లు వ విద్యాసంస్థల ఎఓ జయచంద్ర రెడ్డి తెలిపారు. మండలంలోని జగరాజు పల్లి మంగళకర విద్యాసంస్థలో బిబిఎ తృతీయ సంవత్సరం చదువుతున్న హరీష్ నాయక్, డి జశ్వంత్ యాదవ్ సౌత్‌జోన్ వాలీబాల్ టోర్నమెంట్‌కు ఎంపికయ్యారు. ఈనెల 23 నుండి 27 వరకు జరిగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్ టోర్నమెంట్‌లో పాల్గొనే ఎస్కే యూనివర్సిటీ జట్టుకు వీరు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను కరస్పాండెంట్ సురేష్ కుమార్, ప్రిన్సిపల్ రమేష్ బాబు, పీడీ శ్రీనివాసులు, అధ్యాపకులు అభినందించారు.

బాధిత రైతులను ఆదుకుంటాం : ఎమ్మెల్యే



స్థానికుల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

బుక్కపట్నం చెరువు ముంపు బాధిత రైతులకు పరిహారం అందించి ఆదుకుంటామని శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం నగర పంచాయతీ పరిధిలోని పెద్ద కమ్మవారిపల్లిలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ రైతులు కొందరు తమ సమస్యను వివరించారు. చెరువులోకి హంద్రీనీవా నీరు నింపడంతో ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటు జీవిస్తున్న తమ భూములు ముంపునకు గురయ్యాయని పరిహారం ఇప్పించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ దాదాపు 450 ఎకరాలు కొత్తచెరువు, పెద్ద కమ్మవారి పల్లి, జానకంపల్లికి చెందిన రైతులు సాగు చేసుకుంటున్నారని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. త్వరలోనే పరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలో శ్మశాన వాటిక లేదని రహదారి సమస్య ఉందని ఎమ్మెల్యే దృష్టికి గ్రామస్తులు తీసుకొని రాగా, శ్మశాన వాటికకు వెంటనే 3 ఎకరాలు స్థలాన్ని కేటాయించాలని తహశీల్దార్‌ను ఎమ్మెల్యే ఆదేశించారు. రహదారి సమస్య పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఓబుళపతి, వైసీపీ నాయకులు సందీప్ నాయుడు, చెన్నక్రిష్ణ, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

అద్దెబస్సు సీజ్

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-హిందూపురం

విద్యార్థులను ప్రమాదకర పరిస్థితుల్లో పాఠశాలకు తరలిస్తున్న అద్దె బస్సులను అధికారులు సీజ్ చేశారు. అద్దె బస్సులు ఏర్పాటు చేసుకుని నారాయణ కార్పోరేట్ పాఠశాల యాజమాన్యం విద్యార్థులను తరలిస్తున్న వైనంపై ప్రజాశక్తి దినపత్రికలో 'అద్దె బస్సులో విద్యార్థుల తరలింపు' శీర్షికన శనివారం కథనం వెలువడింది. దీనిపై స్పందించిన రవాణ శాఖ అధికారులు సోమవారం వివిధ పాఠశాలల బస్సులపై దాడులు నిర్వహించారు. అద్దె బస్సులో విద్యార్థులను తరలిస్తున్న నారాయణ పాఠశాల బస్సును ఎంవిఐ శివశంకర్ పాఠశాల ఆవరణంలోనే సీజ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు పాఠశాల నిర్వహకులు రవాణ శాఖ సూచించిన నిబందలను తప్పని సరిగా పాటించాలన్నారు. లేని పక్షంలో శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



అధికారులు సీజ్ చేసిన అద్దె బస్సు

బ్రహ్మోత్సవాల పోస్టర్లు విడుదల

ఓబుళదేవరచెరువు : మండల కేంద్రం సమీపంలో ఎం. కొత్తపల్లి వద్ద ఉన్న అయ్యప్పస్వామి ఆలయంలో ఈనెల 16 నుండి 24వరకు నవరాత్రులు, 25న బ్రహ్మ రథోత్సవానికి సంబందించిన పోస్టర్లను తహశీల్దార్ శ్రీధర్ విడుదల చేశారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలయనిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు, తంగేడుకుంట సనత్ స్వామి, వీఆర్వోలు వెంకటరమణ, శివప్ప, కొండప్ప, విఆర్ఎ రంగప్ప,భక్తులు ఉత్తమరెడ్డి, నరేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రానికి చెందిన లైన్ మాన్ జహీర్ సోమవారం శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి ఆలయంలో అన్నదానం సత్రంలో 220 మంది అయ్యప్పస్వామి మాలధారులకు భోజన సౌకర్యం కల్పించారని ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు తెలిపారు.



పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

మండలస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన



విద్యార్థులు ప్రదర్శిస్తున్న నమూనాలు

మడకశిర : పట్టణంలోని బాలికోన్నత ఉన్నత పాఠశాలలో మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ భాస్కర్ ఆధ్వర్యంలో . సోమవారం నిర్వహించారు. వైజ్ఞానిక ప్రదర్శనలో మండలంలోని 14 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు తయారుచేసిన నమూనాలను ప్రదర్శించారు. మొత్తం మీద వివిధ అంశాలకు సంబంధించి80 నమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు.. ఇందులో స్వచ్ఛభారత్, వర్షపు నీరు,పంట నూర్పిడి, గ్లోబల్ వార్మింగ్, హెర్బల్ శానిటైజర్, హైడ్రాలిక్ లిఫ్ట్ వంటి నమూనాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి : స్థానిక నీలం సంజీవరెడ్డి ఒరింటల్ పాఠశాలలో సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఉన్నత పాఠశాలల విద్యార్థులు సొంతంగా తయారు చేసిన సైన్స్ వైజ్ఞానిక నమూనాలను ప్రదర్శించారు. సర్పంచి ఆదినారాయణ, ఎంఇఒ నాగరాజు నాయక్ ఈ వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శేషగిరి బాబు మండలంలోని ఉన్నత పాఠశాలలో పనిచేసే సైన్సు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అధ్యాపకులను భర్తీ చేయలేరా..?

ప్రభుత్వ తీరుపై ఎస్ఎఫ్ఐ ఆగ్రహం

అనంతపురం కలెక్టరేట్ : ఓ వైపు విద్యా విధానంపై గొప్పలు మాట్లాడుతూ మరో వైపు యూనివర్సిటీల్లో అధ్యాపకులను భర్తీ చేయలేని స్థితిలో ప్రభుత్వాలు ఉండడం సిగ్గుచేటని ఎస్ఎఫ్ఐ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్కెయులో సోమవారం ఉదయం ఎస్ఎఫ్ఐ నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతురు పరమేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి మాట్లాడుతూ రాయలసీమ జిల్లాలో పెద్ద యూనివర్సిటీగా గొప్పలు చెప్పుకునే విశ్వవిద్యాలయంలోనే పలు విభాగాలకు అధ్యాపకులు లేకపోవడం విచాకరం అన్నారు. దశాబ్దాల కాలంగా వందలాదిమంది విద్యార్థులను ఉన్నతమైన స్థానాలకి పంపిన ఘనత ఎస్కెయుకు ఉందన్నారు. అలాంటి యూనివర్సిటీలో అధ్యాపకులు లేని పరిస్థితికి ప్రభుత్వాలు తేవడం సిగ్గుచేటన్నారు. ఖాళీ అయిన అధ్యాపక పోస్టులను భర్తీ చేయకుండా అతిథి అధ్యాపకులతో విద్యను బోధించడం ద్వారా విద్యార్థులు చదువులో పూర్తి స్థాయి లక్ష్యాలను చేరుకోవడంలో అవరోధాలు ఎదురవుతున్నాయన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీలు అన్నింట్లోనూ ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేస్తాం అని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చిన మూడు సంవత్సరాలు పూర్తయినా ఒక్క అధ్యాపక పోస్టు భర్తీ చేసిన దాఖాలు లేవన్నారు. అధ్యాపకులు లేరన్న సాకుతో యూనివర్సిటీల్లో వివిధ గ్రూపులను మూసివేతకు రంగం సిద్ధం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఇలాంటి చర్యలను మానుకుని యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్కెయు హాస్టళ్లలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు గిరిబాబు, నాయకులు సిద్ధార్థ, బాలాజీ, అనిల్ పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నాటువైద్యుడు అరెస్టు

పుట్టపర్తి అర్బన్ : మోకాళ్ల నొప్పులను నయం చేస్తానని నాటు వైద్యం సూదిమందుతో ముగ్గురు ప్రాణాలను బలికొన్న నాటు వైద్యుడిని పోలీసులు అరెస్టు చేశారు. పట్టణ డీఎస్పీ యశ్వంత్ తన సిబ్బందితో కలసి నాటు వైద్యుడు రామనాథరెడ్డిని సోమవారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ స్థానిక విలేకరులతో మాట్లాడారు. చిత్తూరు జిల్లా రామసముద్రం చెంబుకురుకు చెందిన రామనాథరెడ్డి అనే వ్యక్తి అమడగూరు మండలం పూలకుంట్ల పల్లి గ్రామానికి వచ్చి తాను వైద్యుడని నమ్మబలికాడన్నారు. మోకాళ్ల నొప్పులు శాశ్వతంగా నయం చేస్తానని చెప్పాడన్నారు. అతని మాటలు నమ్మి టి. కుంట్లపల్లి కి చెందిన 13 మంది అతనితో ఇంజక్షన్లు వేయించుకున్నారన్నారు. కొన్ని రోజుల తర్వాత వారికి కాళ్ల వాపు రావడం ఆయాసం పెరగడంతో బాధితులు కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి ఇతర ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి చికిత్స పొందారన్నారు. వారిలో ఈనెల 9న రామప్ప,10న పోపులమ్మ,11న పీరా సాహెబ్ మృతి చెందారన్నారు. కలకలం రేపిన ఈ సంఘటనపై జిల్లా ఎస్పీ తీవ్రంగా పరిగణించి నిందితుడి అరెస్టుకు ప్రత్యేక బృందాన్ని నియమించారన్నారు. ఈనేపథ్యంలో నిందితుడు రామనాథరెడ్డిని అరెస్టు చేసి జూడిషియల్ కస్టడీకి పంపామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నల్లమాడ సిఐ నిరంజన్ రెడ్డి, ఓబుళదేవరచెరువు ఎస్ఐ గోపీ తదితరులు పాల్గొన్నారు.

ఎదురెదురుగా ఢీకొన్న బస్సులు

ఒకరి మృతి, పదిమందికి గాయాలు

డి.హీరేహాల్ : కర్నాటకు చెందిన రెండు ఆర్‌టిసి బస్సులు ఎదురెదురుగా ఢీకొనడంతో ఒకరు మృతిచెందగా, మరో పది మందికి గాయాలైన సంఘటన డి.హీరేహాల్ మండల కేంద్రంలో సోమవారం తెల్లవారు జామున చోటుచేసుకుంది. ఎస్ఐ రామకృష్ణారెడ్డి వివరాల మేరకు.. బళ్లారి నుండి బెంగళూరు వైపు వెళ్తున్న కెఎస్ఆర్‌టిసి బస్సు, ఎదురుగా వస్తున్న మరో కెఎస్ఆర్‌టిసి బస్సు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఒకరు మృతిచెందగా, మరో పదిమందికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం బళ్లారి విమ్స్ ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తీసుకెళ్లారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

బుక్కపట్నం : మండల కేంద్రంలోని చౌడేశ్వరి దేవాలయం వద్ద సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు అయినట్లు ఎస్ఐ నరసింహుడు తెలిపారు. కొత్తచెరువు నుంచి ముదిగుబ్బకు వెళున్న ఆర్టీసీ బస్సు కొత్తచెరువు వైపు వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొందన్నారు. ఈ ప్రమాదంలో గ్రామానికి చెందిన నెల్లూరు బాబు అనే వ్యక్తి కుడి కాలుకి తీవ్ర గాయాలు అయ్యాయన్నారు. క్షతగాత్రుడిని మెరుగైన చికిత్స నిమిత్తం బెంగళూరు ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

ఓబుల దేవర చెరువు : మండలంలోని నారప్ప గారి పల్లి కి చెందిన శివకుమార్ రెడ్డి (36) సోమవారం అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు. శివ కుమార్ రెడ్డి తమ కొత్త ఇంటి ప్రహరీ బయట అనుమానాదాస్పద స్థితిలో మృతిచెందిన విషయాన్ని కుటుంబ సభ్యులు గుర్తించారు. కాగా తమ కుమారుడు నిత్యం మద్యం తాగుతుండేవాడని మద్యం ఎక్కువగా తాగడం వల్లనే మృతిచెంది ఉంటాడని మృతుని తల్లిదండ్రులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా ఇంతవరకు తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ గోపీ తెలిపారు. మృతునికి భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.

అక్రమ కేసులు బనాయించడం హేయం

ధర్మవరం టౌన్ : దళిత మహిళలపై వైసీపీ నాయకులు అక్రమ కేసులు బనాయించడం హేయమైన చర్య అని టిడిపి ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కేశగాళ్ల శ్రీనివాసులు విమర్శించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాడిపత్రిలో సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి కొంకరి కమలమ్మపై పోలీసులు అక్రమ కేసులు బనాయించి జైలుకు పం పడం దారుణమన్నారు. వైసీపీ నాయకులు ఎలాంటి పోస్టు పెట్టిన వారికి చట్టాలు వర్తించవని ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు.

వర్షానికి కూలిన ఇల్లు

అగళి : మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి మండలంలోని పి బ్యాడిగెర గ్రామంలోని దళిత శివమ్మకు చెందిన ఇల్లు కూలిపోయింది. ఆదివారం రాత్రి ఇల్లు కూలిపోయిందని బాధితురాలు పోయింది. వర్షానికి ఇల్లు కారుతుండటంతో మరోచోట పడుకున్నామని రాత్రి 11గంటల సమయంలో ఒక్క సారిగా ఇల్లు కూలిపోయిందని బాధితులు శివమ్మ, నరసింహమూర్తి తెలిపారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు.

దాడిచేసిన వారిని అరెస్టు చేయాలి

గోరంట్ల : గోరంట్ల పట్టణంలో గత నాలుగు రోజుల క్రితం జనసేన జిల్లా కార్యదర్శి, దళిత సురేష్‌పై దాడి చేసిన వైసిపి నాయకులను వెంటనే అరెస్టు చేయాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ మధు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సురేష్‌పై వైసీపీ నాయకులు దాడి చేసి నాలుగు రోజులైనా పోలీసులు నిందితులను అరెస్టు చేయలేదన్నారు. ఈ దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కదిరప్ప, లక్ష్మీపతి, రామకృష్ణ, గంగన్న, ఈశ్వరప్ప, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని పాఠశాల గుర్తింపును రద్దు చేయాలి

హిందూపురం : నిబందనలను అతిక్రమించి పాఠశాలను నడుపుతున్న దీప్తి పాఠశాల గుర్తింపును రద్దు చేసి, యాజమాన్యంపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ రవికుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం పుట్టపర్తిలో నిర్వహించిన స్పందనలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. దీప్తి పాఠశాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. పురపాలక సంఘ పరిధిలో అనుమతులు లేకుండా భవనాల నిర్మాణం చేయకూడదని నిబందనలు ఉన్నప్పటికి వాటిని అతిక్రమించి మేడలపై మేడలు నిర్మాణం చేస్తున్నారన్నారు. ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. 2009 విద్యాహక్కు చట్టం ప్రకారం ఫీజు వివరాలు బోర్డులో ప్రదర్శించాల్సి ఉన్నా నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారన్నారు. గత వారం పెనుకొండ జిల్లా విద్యాశాఖ అధికారి హిందూపురం పట్టణంలో పర్యటించిన సందర్భంలో పాఠశాలకు వెళ్లి తనఖీ చేశారనిఆ సమయంలో సైతం అన్ని అధారాలతో తాము ఫిర్యాదు చేశామని చెప్పారు. అయినా ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. వెంటనే ప్రత్యేక కమిటీ వేసి విచారణ జరిపించి, పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపిని సాగనంపుదాం

ధర్మవరం టౌన్ : ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న వైసిపిని 2024 ఎన్నికలలో ఇంటికి పంపడమే తమ లక్ష్యమని బిజెపి జిల్లా అధ్యక్షులు వజ్రభాస్కర్‌రెడ్డి అన్నారు. మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ వ్యక్తిగత కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలను ప్రజలకు వివరించనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో నాయకులు డిష్ రాజు, గుండా పుల్లయ్య, శంకరచంద్ర, రాము, నబీరసూల్, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

15న మడకశిరకు మంత్రి పెద్దిరెడ్డి రాక

గుడిబండ : ఈనెల 15వ తేదీన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మడకశిరకు రానున్నారని ఆయన పర్యటను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి కోరారు. సోమవారం గుడిబండలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలను మహిళా సంఘ సభ్యులను సభకు తరలించడానికి నాయకులు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాధమ్మ, జెడ్పీటీసీ భూతరాజు, సింగిల్ విండో అధ్యక్షులు చంద్రప్ప, వక్కలిగ సంఘం డైరెక్టర్ నాగప్ప, జిల్లాబిసి సెల్ అధ్యక్షులు శివ కుమార్, వైస్ ఎంపీపీ రత్నమ్మ శివన్న తదితరులు పాల్గొన్నారు.